క్లుప్తంగా

ప్రత్యేక పూజలు



టేకుమట్ల(రేగొండ): మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో మూడు రోజుల నుంచి శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ పునర్‌ప్రతిష్ఠ మహోత్సవం కొనసాగుతున్నాయి. కాగా, శుక్రవారం ఈ మహోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు, గణపురం జెడ్పీటీసీ పద్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి, మంద శివ, రమేష్ తదితరులు ఉన్నారు.

చెక్కు అందజేత



మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన అజ్మత్ అలీకి రూ.60 వేలు విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. దీంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ దండు రమేష్ శుక్రవారం లబ్ధిదారునికి చెక్కును అందజేశారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, రాజసమ్మయ్య పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ..



మహాముత్తారం: మండలంలోని నల్లగుంట మీనాజీపేట గ్రామానికి చెందిన వి.హనుమంతరెడ్డి అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్టమధును సంప్రదించగా సీఎంఆర్‌ఎఫ్ నిధుల నుంచి రూ.2లక్షల 50వేల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఈ మేరకు జెడ్పీచైర్మన్ పీఏ వీరేందర్ శుక్రవారం మాధవరెడ్డి కుటుంబసభ్యులకు అందజేశారు.

గుడుంబా స్వాధీనం



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని గొల్లబుద్ధారం తండాలో నాలుగు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ప్రవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రూట్ వాచ్ చేస్తున్న క్రమంలో గొల్లబుద్దారం తండా క్రాస్ వద్ద తండాకు చెందిన పాల్తీయ శ్రీను ద్విచక్ర వాహనంపై నాటు సారాయిని తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడిచారు. రూట్ వాచ్‌లో ఎస్సైస్‌సింగ్, సిబ్బంది బాలకృష్ణ, ఆలీ పాల్గొన్నట్లు తెలిపారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

నర్సంపేట: రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భుక్యా సమ్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం కార్యాలయంలో శుక్రవారం మాదాసి యాకుబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక మంది పేదలు కొన్ని సంవత్సరాలుగా పోడు భూములను నమ్ముకొని వ్యవసాయం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం గడుపుతున్నారని, పేదలకు ఆ భూములపై ఎలాంటి హక్కులు లేకపోవడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, భూమిపై హక్కులు లేక అభద్రతకు లోనై అనేక మంది ఆర్థికంగా చితికిపోయారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం సర్వే చేసి అధికారంగా అందరికి ఎలాంటి షరతులు లేకుండా హక్కు పత్రాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ చాటుకోవాలని అన్నారు. సర్వేకు పిలుపు ఇచ్చి సంవత్సరం గడిచిపోతున్న ఇప్పటి వరకు జిల్లాలో ఏ ఒక్కరికి హక్కు పత్రం ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిది సంవత్సరాల కాలంలో అనేక సంవత్సరాలుగా పోడు సాగు చేసుకుంటున్న వారి భూములను హరితహారం పేరుతో పేదల భూములను లాక్కున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి వారి ఓట్లను వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మూడు సుక్య, హరి, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న వీఆర్‌ఏలు

ఏటూరునాగారం: వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరిస్తామని మాయమాటలు చెప్పి సమ్మెను విరమింప చేయించిన ప్రభుత్వం ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని వీఆర్‌ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంపల శంకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నల్లబ్యాడ్జీలను ధరించి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం చేస్తామన్నారు. వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, సర్వీస్ పూర్తి చేసిన వారి పిల్లలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ గూడూరు లక్ష్మణ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు కుమ్మరి వెంకటయ్య, గద్దల కృష్ణ, బత్తుల కృష్ణ, కాల రాము, మాదరి దేవి, కంచ లక్ష్మయ్య, బెండెల నర్సయ్య పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి



ములుగు: మంత్రికి వినతిపత్రం అందిస్తున్న గోవింద్‌నాయక్

ములుగు: జిల్లాలోని గ్రంథాలయాలకు నిధులు మంజూరు చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద్‌నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు, వసతులను మెరుగు పరచాలని అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల పరిస్థితిని వివరించారు. భవన నిర్మాణాలకు నిధులను కేటాయించాలని అన్నారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంతో పాటు శాఖ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

మంత్రిని కలిసి గ్రంథాలయ చైర్మన్

భూపాలపల్లి రూరల్: జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ శుక్రవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రంథాలయ సమస్యలపై వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు రమేష్ పేర్కొన్నారు.

‘ఉపాధి’ కూలీల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సంజీవరావు

కాటారం: ఉపాధిహామీ పనులకు కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి సంజీవరావు సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్ అధ్యక్షతన శుక్రవారం ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కూలీల సంఖ్య పెంచడానికి తీసుకోవాల్సిన సూచనలు, సలహాలు అందజేశారు. యాక్టివ్ జాబ్‌కార్డుల ప్రకారం ప్రతి కూలీ పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. కొలతల ప్రకారం పనులు చేసేలా కూలీలకు అవగాహన కల్పించి కనీస వేతనం రూ.210 అందేలా చూడాలని తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున నర్సరీల్లోని మొక్కలపై తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొక్కలకు ఉదయం, సాయంత్రం నీరు పట్టాలని తెలిపారు. హైవే ప్లాంటేషన్‌లో భాగంగా మండలంలోని మేడిపల్లి నుంచి నస్తూర్‌పల్లి వరకు రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కల చుట్టు కలుపుతీయడం, ట్రీ గార్డుల ఏర్పాటు, నీరు పట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఓ వెంకన్న, టీఏలు శ్రీనివాస్, మనోజ్, రవళి, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ కార్యదర్శుల నియామకం

ఏటూరునాగారం: గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు సమ్మెలో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌చార్జ్ కార్యదర్శులను ఎఫ్‌ఏసీ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపీడీఓ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 12 గ్రామ పంచాయతీలుండగా చిన్నబోయినపల్లి, శివాపురం గ్రామ పంచాయతీలకు కార్యదర్శి రమాదేవి, ముల్లకట్ట, శంకరాజుపల్లికి సురేష్, అల్లంవారి ఘణపురం, రొయ్యూర్‌కు ఎంపీడీఓ కార్యాలయం టైపిస్ట్ భిక్షపతిని కార్యదర్శిగా నియమించారు. అలాగే రామన్నగూడెం నరేష్, ఏటూరునాగారం పంచాయతీకి స్థానిక బిల్‌కలెక్టర్ రవీందర్, కొండాయికి ఐకేపీ ఏపీఎం పాషాను, కోయగూడకు ఏఈఓ రాజును, చెల్పాకకు అగ్రికల్చర్ జూనియర్ అసిస్టెంట్ బాబురావును, షాపెల్లికి ఐసీడీఎస్ టైపిస్ట్ వెంకటేశ్వర్‌రావులను నియమించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీలకు వారి కార్యదర్శుల పేర్లు, సెల్ నంబర్‌లను ప్రజాప్రతినిధులకు అందజేశామన్నారు.

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న అశోక్

ములుగు రూరల్: గోవిందరావుపేట మండలం మచ్చాపూర్ గ్రామానికి చెందిన దారంగుల కొముర‌య్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పరామర్శించి 50 కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారామ్‌నాయక్, జంపాల ప్రభాకర్, శ్రీకాంత్, పెరమయ్య, రాజేశ్వర్‌రావు, రాజన్న, పోషాలు, శశిరేఖ, సంపత్ తదితరులు ఉన్నారు.

మల్లూరులో..

మంగపేట: మండలంలోని మల్లూరుకు చెందిన సాంబ అనే యువకుడు ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి శ్రీ లక్ష్మీనర్సింహా దత్త సేవా ట్రస్టు ఫౌండర్ ఏడునూతు ఈశ్వర్ చంద్ శర్మ శుక్రవారం 50 కేజీల బియ్యం నూనె డబ్బాను అందజేశారు. నిరుపేద కుటుంబానికి నిత్యావసరాల కోసం సంస్థ తరుపున బియ్యం, నూనె అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా ట్రస్టు గ్రామ కమిటీ అధ్యక్షుడు నూతుల కంటి ఈశ్వర్ చందు, సభ్యులు అజ్జు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ నగర సంకీర్తన



నగర సంకీర్తనలో హనుమాన్ మాలధారులు

చిట్యాల: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సీ) గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమాన్ స్వామి భక్తులు వాడవాడలలో తిరిగి ఘనంగా నగర సంకీర్తన నిర్వహించారు. గ్రామంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు అంకం సదానందం, జెట్టి కుమార్, బ్రహ్మం, రాజు, రమేష్, శ్రీధర్, వెంకట్, చంద్రమౌళి, విజయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రణాళికతో నిర్వహించాలి



కాటారం: క్రీడా స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి సంజీవరావు

కాటారం: ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్ 2023 క్రీడలను ప్రణాళికతో నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి సంజీవరావు అధికారులకు సూచించారు. క్రీడల కోసం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల క్రీడామైదానాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తహసీల్దార్ జివాకర్‌రెడ్డి, ఎంపీడీఓ శంకర్‌నాయక్ ఉన్నారు.



వాజేడు: క్రీడా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

క్రీడలకు గ్రౌండ్ సిద్ధం

వాజేడు: ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న సీఎం కప్ క్రీడలకు శుక్రవారం గ్రౌండ్ సిద్ధం చేశారు. మండల ప్రత్యేకాధికారి సర్దార ఇంగ్, ఎంపీడీఓ విజయ, ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాజేడు ఉన్నత పాఠశాల ఆవరణలో ఆటలకు సంబంధించిన కోర్టులకు ముగ్గులు పోశారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సైడ్ కాల్వను శుభ్రం చేయిస్తున్న సర్పంచ్

మహదేవపూర్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత పరిశుభ్రతపై శుక్రవారం మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజల్లో పరిశుభ్రతపై పరివర్తన తెచ్చేందుకు శివాజీ చౌక్ నుంచి గులామొద్దీన్ మూల వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించినట్లు తెలిపారు. ఇంటింటా డస్ట్ బీన్(చెత్త బుట్టలు) వినియోగించాలని, ఆరుబయట, డ్రైయినేజీల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయవద్దని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ గ్రామ కార్యదర్శి సమ్మయ్య, పారిశుద్ధ్య కార్మికులు, కాలనీ వాసులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కేశవాపూర్‌లో ఉచిత వైద్యశిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న బ్యాంక్ సిబ్బంది

వెంకటాపురం(ఎం): మండలంలోని కేశవాపూర్ గ్రామ పంచాయతీలో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామస్తులను పరీక్షించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) ములుగు బ్రాంచ్ మేనేజర్ రమేష్ కుమార్, స్వస్థ్ కంపెనీ ప్రతినిధులు కిరణ్, ఘనశేఖర్, డాక్టర్లు అనిల్, గణేష్, సర్పంచ్ కొయ్యల జయలక్ష్మి, ఉపసర్పంచ్ దుగ్యాల శ్రీనివాస్, ఎంపీటీసీ తోగరు అశోక్, గ్రామ పెద్దలు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి



నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

ములుగు రూరల్: ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను(జేపీఎస్) క్రమబద్ధీకరణ జీఓను విడుదల చేయాలని సంఘం అధ్యక్షుడు పెంట రఘు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రం నుంచి గట్టమ్మ ఆలయం వరకు పంచాయతీ కార్యదర్శులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులపై సానుకూల స్పందన కలిగి జీఓ విడుదల చేసే విధంగా కరుణ చూపు తల్లింటు వేడుకున్నట్లు తెలిపారు. 15 రోజులుగా కార్యదర్శులు నిరసన తెలుపుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరణమని అన్నారు. జిల్లాలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా..

- ఇంటిని నిర్మించిన ఆర్యవైశ్యసంఘం



నాగభూషణం కుటుంబసభ్యులతో ఆర్యవైశ్యసంఘం సభ్యులు

మహాముత్తారం: నేటి కాలంలో సొంతవారినే పరాయివారిగా చూస్తున్న తరుణంలో ఓ నిరుపేద కుటుంబానికి ఆర్యవైశ్యసంఘం అండగా నిలిచింది. వివరాల్లోకి వెళితే.. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన సుద్దాల నాగభూషణం, రాజమౌళి ఇద్దరు అన్నదమ్ములు చిన్నవాడు రాజమౌళికి పూర్తిగా కళ్లు కనిపించవు, నాభూషణం అమయకుడు కావడంతో వీరిని ఎవరూ పట్టించుకోలేదు. దీంతో 25 సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని అక్క బావ వద్దకు బతుకుదెరువు కోసం వచ్చారు. కొన్ని రోజులుగా సజావుగా సాగిన వీరి జీవితం అక్క బావ మృతిచెందడంతో అనాథలుగా మారిపోయారు. అప్పటి నుంచి ఎవరు పట్టించుకోక పోవడంతో పూర్తిగా దీనావస్తకు చేరుకున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి తెలిసిన ఆర్యవైశ్యుల సహకారంతో కాలం వెల్లదీస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం నిరుపేద కుటుంబం గురించి తెల్సుకున్న కాటారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు అక్కున చేర్చుకున్నారు. ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో చందాలు పోగు చేసి వారి పేరుమీద బ్యాంక్‌లో అకౌంట్ ఓపన్ చేసి చందా రూపంలో వచ్చిన డబ్బులను అకౌంట్‌లో జమచేశారు. మండల కేంద్రంలో వారి అక్క బావకు సంబంధించిన కొంత భూమి ఉండటంతో ఆ భూమిలో కాటారం, మహాముత్తారం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సుమారు రూ.7లక్షలతో ఒక ఇంటి నిర్మాణం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గృహప్రవేశం చేయించారు. తమ పరిస్థితులను అర్థం చేసుకొని అండగా నిలిచిన ఆర్యవైశ్య సంఘం సభ్యులకు జీవితాంతం రుణపడి ఉంటామని నాగభూశణం కుటుంబసభ్యులు పేర్కొన్నారు. కాగా, ధన్వడ గ్రామానికి చెందిన అల్లాడి చంద్రమౌళి, బీరెల్లి అంజయ్య అనే ఇద్దరు ఆర్యవైశ్యులు గృహప్రవేశం రోజు వచ్చిన వారికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు బచ్చు అశోక్, కలికోట శ్రీనివాస్, మహాముత్తారం ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ సోమశాంతకుమార్, పవిత్రం శ్రీనివాస్, భూపతి సదానందం, పడకంటి ప్రకాశ్, ఆర్యవైశ్యులు ఉన్నారు.

తపాలా సేవలు విస్తరించడంలో కీలకపాత్ర

మహదేవపూర్: తపాలా సేవలు పల్లె పల్లెలకు విస్తరించడంలో జీడీఎస్ సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నారని పెద్దపల్లి పోస్టల్ సుపరింటెండెంట్ ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన వసం సుశీల మృతి చెందగా పాలసీ డబ్బులు రూ.రెండు లక్షల చెక్కును జెడ్పీటీసీ గుడల అరుణతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేసి మాట్లాడారు. తపాలా సేవలను మరింతగా విస్తరించి ప్రతి ఇంటికి చేరేలా జీడీఎస్ సిబ్బంది అనునిత్యం కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అజారుద్దీన్, ఐపీపీబీ మేనేజర్ శ్రీనివాస్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



మహాముత్తారం: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సోమశాంతకుమార్



భూపాలపల్లి రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రజిత

మహాముత్తారం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని పీఏసీఎస్ చైర్మన్ సోమశాంతకుమార్ అన్నారు. మండలంలోని నల్లగుంటమీనాజీపేట, కిష్టాపూర్ గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగమల్ల దుర్గయ్య, మీనాజీపేట మాజీ సర్పంచ్ ఓలపు శంకర్‌పటేల్, మీనాజీపేట ఉపసర్పంచ్ నరాల స్వామి, రవీందర్, సతీష్, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

భూపాలపల్లి రూరల్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి మున్సిపల్ 11వవార్డు కౌన్సిలర్ బానోతు రజిత జమ్ములాల్ అన్నారు. శుక్రవారం పట్టణపరిధిలోని వేశాలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కౌన్సిలర్ ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నిర్వాహకులు వేషాల సత్యవతి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పరిష వేణి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న నాగజ్యోతి

ఎస్‌ఎస్ తాడ్వాయి: మండలంలోని పంబాపూర్ గ్రామానికి చెందిన సారక్క ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని జెడ్పీ వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి శుక్రవారం పరామర్శించారు. సారక్క చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు సమ్మయ్య, ముక్తి రామారావు, ఆలం సంతోష్, కల్తీ మల్లయ్య, విజయ్, వంశీ, జగదీష్ పాల్గొన్నారు.